## ముస్లింల మనోభావాలను దెబ్బ తీశారు...



4

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
ఆదివారం 20 అక్టోబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# హక్కుల నేత సాయిబాబాకు సి.సి.ఏ నివాళి











వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

శనివారం ఖమ్మం జిల్లా పరిషత్ హాలులో ప్రొ జిఎన్ సాయిబాబా సంస్మరణ సభ ప్రత్యామ్నాయ పౌర సమూహం(సి.సి.ఏ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు స్పర్శ భాస్కర్ అధ్యక్షత వహించారు. సి.పి.ఎం నాయకులు యర్రా శ్రీకాంత్ మాట్లా డుతూ ఆదివాసీ ప్రజల హక్కుల కోసం పోరాడిన ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబ ను 2014లో అరెస్ట్ చేసి 2024 వరకు అత్యంత క్రూరంగా నాగపూర్ జైల్లో బంధించారు. పూర్తి అంగ వైకల్యంతో ఉన్న సాయిబాబా ను కనీసం తల్లి చనిపోయినప్పుడు కూడా పెరోల్ ఇవ్వకుండా నిర్బంధించటం,ఆరోగ్యం పూర్తిగా చెడిపోయిన తర్వాత, ఏ ఆధారం లేదని బాంబే మిగతా 2లో..

## సీటీ స్కాన్, టిఫా సేవలు వెంటనే పునరుద్ధరణ చేయాలి: సీపీఎం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో పేద, మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్, మరియు టిఫా సేవలను వెంటనే పునరుద్ధరణ చేయాలి అని డిమాండ్ చేస్తూ శనివారం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ L.కిరణ్ కుమార్‌కు CPM పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా సీటీ స్కాన్ సేవలు నిలిచిపోయాయి అని, పేదలకు, మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్ ను వెంటనే అందుబాటులో తేవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు, పక్షవాతం మిగతా 2లో..

## నంబర్ ప్లేట్ లేని వాహనాలకు షాక్..

- 55 ద్విచక్ర వాహనాలను పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు: ట్రాఫిక్ ఏసీపీ

3

## పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి



- జిల్లా సహకార అధికారి జి.గంగాధర్
- సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి
- ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి

3

## కానిస్టేబుల్ బాణాల విశ్వనాథమును కఠినంగా శిక్షించాలి

● నరాల సత్యనారాయణ



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గట్టుసింగారం చెందిన సరస్వతి సూర్యాపేట జిల్లా ఆకుపాములకు చెందిన బాణాల విశ్వనాథమును వివాహము చేసుకున్నది. వివాహమైన దగ్గర నుండి ఆమెను చిత్రహింసలకు గురిచేస్తూ తీవ్రంగా కొడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ ఉన్నాడు . బాణాల విశ్వనాథం ఐఎస్ సాధన్ పిఎస్ సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్లో సివిల్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. భార్యను చిత్రహింసలకు గురి చేస్తూ ఎక్కడికి వెళ్ళినా న్యాయం జరగని పరిస్థితి ఏర్పడింది. ఆమె సఖి జాతీయ మహిళా మండలిని సంప్రదించగా బాణాల విశ్వనాథం కానిస్టేబుల్ ను డిజిపి కఠినంగా శిక్షించాలని సఖీ జాతీయ మహిళా మండల తరఫున కోరారు . ఒక సోదరీమణుని చిత్రహింసలకు గురి చేస్తూ, కొట్టరానిచోట కొడుతూ చెప్పుకోలేని బాధలు అనుభవిస్తున్న బాణాల సరస్వతికి న్యాయం జరిగే వరకూ సఖి జాతీయ మహిళా మండలి పోరాటం చేస్తుందని అన్నారు. బాణాల సరస్వతి కి న్యాయం జరగకపోతే సఖీ జాతీయ మహిళా మండలి తరఫున 3000 మంది మహిళలతో హైదరాబాద్ లో ధర్నాలు నిర్వహిస్తామని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కో చైర్పర్సన్ అనికా గౌరీ , నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య , నేషనల్ కో- కన్వీనర్ గంగుల శ్రీదేవి , నేషనల్ జాయింట్ సెక్రటరీ ఊటుకూరు సింధు , జిల్లా కమిటీ సభ్యురాలు వినోద తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పల్లెలను చైతన్యం చేద్దాం



**ఖమ్మం టౌన్, కెరటం :** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గ్రామాలకు వెళ్లి మాలలను చైతన్య పరచాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గుంటెటి వీరభద్రం రాష్ట్ర కో చైర్మన్ పల్లా రాజశేఖర్ లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు ఖమ్మంలో జరిగిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించి ఉమ్మడిగా దళితులు తమ హక్కుల సాధన కోసం రిజర్వేషన్ల పెంపు కోసం పోరాడదామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు ముదుసు జాకబ్ ప్రతాప్ దామల్ల సత్యనారాయణ కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజు జర్నలిస్టు ఎం బాబురావు తొగరు భాస్కర్ కాలంగి దేవదానం కొర్లపాటి చిరంజీవి తురక నాగేశ్వరరావు దాసరి శ్రీనివాస్ కామా ప్రభాకర్ కాశయ్య పేర మల్లయ్య వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# హక్కుల నేత సాయిబాబాకు సి.సి.ఏ నివాళి

(మొదటిపేజీ తరువాయి..)

హైకోర్టు విడుదల చేయటం జరిగింద న్నారు. సాయిబాబా కు సిపిఎం పార్టీ తరపున నివాళు లర్పించారు. డా. ఎం ఎఫ్ గోపీనాథ్ బాంబే హై కోర్టు ఆదేశం మేరకు సాయిబాబా గారిని నాగపూర్ జైలులో పరీక్షించి అయన ఆరోగ్యం అత్యంత దయనీయంగా ఉందని చెప్పినా అయన మెదడు బాగానే ఉందని బెయిలును నిరాకరించారని ఇది ఆలోచనలను నిర్బంధించటం అని చెప్పారు. ఈ సభలో ఐ వి రమణారావు మాట్లాడుతూ జైలులో పరిస్థితులపై సాయిబాబా పోరాడిన విషయాన్ని వివరించారు. ఇంకా మాస్ లైన్ నాయకులు ఆవుల వెంకటేశ్వర్రావు, ,న్యూడెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, సి. పి. ఐ నాయకులు జితేందర్ రెడ్డి, డా. యలమంచిలి రవీంద్రనాథ్, డా. రెహానా మాట్లాడి నివాళు లర్పించారు. ఈ సభలో అనేక మంది లాయర్లు, హక్కుల సంఘాల నాయకులు, మేధావులు పాల్గొన్నారు.

# సీటీ స్కాన్, టిఫా సేవలు వెంటనే పునరుద్ధరణ చేయాలి: సీపీఎం

(మొదటిపేజీ తరువాయి..)

బాధితులకు, ఇతర వ్యాధులకు అత్యవసరమైన సీటీ స్కాన్ నిలిచిపోవడంతో ప్రయివేటు ఆసుపత్రికి వెళ్ళడం వల్ల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. మహిళలకు ఉపయోగపడే టిఫా స్కానింగ్ మిషన్ పనిచేయడం లేదు అని, 30 లక్షలు ఖర్చు పెట్టినా ఉపయోగం లేకపోవడం తో మహిళలు బయట ప్రయివేటు ఆసుపత్రి లో డబ్బులు పెట్టి స్కానింగ్ చేయించుకో వాల్సిన పరిస్థితి ఏర్పడింది అని చెప్పారు. సీటీ స్కాన్ కు, టిఫా స్కానింగ్ కు ఒక్కొక్కరికి మూడు వేలు పైగా ఖర్చు పెడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. గత కాలంగా



త్రాగునీటి సౌకర్యం సరిగా లేదు అని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గుండె సంబంధించి వెంటనే ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకు లు రమేష్, భద్రం, ఉపేంద్ర, సాగర్, నాగరా జు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మసీద్ సదర్‌గా అక్బర్‌పై విచారణ జరిపించాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

శుక్రవారి పేట అస్తబల్ మసీద్‌లోఆగిపోయిన నిర్మాణ పనులు వెంటనే చేపట్టి , నూతన కమిటీని ఏర్పాటు చేసి మసీద్ అభివృద్ధి కొరకు పాటుపడలని కోరారు . మసీద్ సదర్ గా ఉన్న అక్బర్ మసీద్ యొక్క లావాదేవులు చూపించాలని శుక్రవారి పేట ముసలీలు నిరసన వ్యక్తం చేశారు . అతను 2020 సంవత్సరం నుండి శుక్రవారి పేట మసీద్ సదర్ గా ఉన్నారు . ఆ తర్వాత ఇతని యొక్క కమిటీని 06-05-2022న డీజల్ (రద్దు) అయినట్లు స్వయంగా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఫసియుద్దిన్ ముసలీల సమక్షం లో చెప్పడం జరిగిందని అన్నారు . ఆయన హయాంలో 2020 లో మసీద్ పునర్ నిర్మాణ పనులు స్టార్ట్ చేశారని పేర్కొన్నారు . మసీద్ కి వచ్చిన విరాళాలు (ఫండ్స్) లో కొంత అవకతవకలు జరిగాయని అడిగిన వారిపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ముసలీల నాయకులు ఆరోపించారు . వారి వలన రెండు వేల మంది ముస్లింలు ఇబ్బందులు పడుతున్నారని అది వారికి తగదన్నారు . అతను ఒక న్యాయపరమైన వృత్తిలో ఉండి పదిమందికి న్యాయం చేయాల్సిన వ్యక్తి ఇలాంటి పనులకు పాల్పడటం మా దురదృష్టకరమన్నారు . ఇలాంటి వారిని గుర్తించి వక్ఫ్ బోర్డ్ వారు ఎటువంటి హోదాలు , పదవులు ఇవ్వద్దని



మళ్లీ మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా చూడాలని ఇలాంటి వారికి పదవులు హోదాలు ఇస్తే మిగిలిన ముస్లింలకు అన్యాయం జరిగిద్దని అది వక్ఫ్ బోర్డు వారు మిగతా అధికారులు గ్రహించాలని కోరారు . ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ , ఎస్.కె గౌస్ పాషా , ఎస్ డి వాజిద్ , ఎండి హమీద్ , ఎస్కే ఖాజా, ఎస్ డి ఇస్మాయిల్ , ఎండి సిరాజ్ , ఎస్ డి సాహిడ్ , ఎస్కే హర్షద్ , అన్వర్ తదితరులు పాల్గొన్నారు . గత మూడు సంవత్సరాలుగా కమిటీ లేకుండా మస్జిద్ ముసలిలో ఇబ్బంది పడుతున్నారని తక్షణమే కొత్త కమిటీ నియమించి సహకరించగలరని అని మీడియా మరియు పాత్రికేయుల సమక్షంలో వక్ఫోట్ అధికారులకు మరియు ప్రజాప్రతినిధులను వేడుకున్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

- జిల్లా సహకార అధికారి జి.గంగాధర్
- సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి
- ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి :** ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా సహకార అధికారి జి. గంగాధర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఏసీఎస్ ల ద్వారా ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా సహకార అధికారి జి. గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించి, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు, ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, సదరు సమాచారం ప్రత్యేక అధికారులకు తహసీల్దార్లకు అందజేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు పై అదనంగా రూ. 500 ఇస్తున్న వివరాలను టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర, రైతులు తీసుకు రావాల్సిన డాక్యుమెంట్లు మొదలగు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. సన్న రకం ధాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ. టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ ను పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. వర్షం వల్ల ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న వడ్లు తడిస్తే రంగు మారుతాయని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ అనుమతించిన మిల్లులకు మాత్రమే వడ్లు పంపాలని డిసిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్లు ఎండి. ఆసీఫ్ అన్వర్, టి.వెంకటేశ్వర్లు, ఎఫ్సిఐ టెక్నీకల్ అసిస్టెంట్ రాంచందర్, పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ లేని వాహనాలకు షాక్..

- 55 ద్విచక్ర వాహనాలను పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు: ట్రాఫిక్ ఏసీపీ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** వాహనాలకు రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్ ఖచ్చితంగా వుండాలని, లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో నగరంలో నెంబర్ ప్లేట్ , రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 55 ద్విచక్ర వాహనదారులతో ఏసీపీ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పెర్కొన్నారు. దొంగిలించిన వాహనాలు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లతే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎదైనా నేరాలలో మీ వాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు ఆవుతాయని అన్నారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేస్తూ.. చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తునట్లు తెలిపారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ పై మరింత దృష్టి పెట్టామన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ కింద కేసులను నమోదు చేస్తామని, ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలు శిక్ష, లేదా జరిమానా ఉంటుందన్నారు. ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు ఎస్సై రవి, సాగర్, రాము పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును కలిసిన కేసముద్రం మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంజీవరెడ్డి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డికి ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ వద్దిరాజును కలిసిన సందర్భంగా సంజీవరెడ్డి వెంట యాదవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేం రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి రండి






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** నవంబర్ 3న జరిగే సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం గురించి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామిరెడ్డి ని, వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ను టీఎన్జీఓస్, టీజీఓ జిల్లా నాయకులు మరియు వైరా తాలూకా యూనిట్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీఓస్ నాయకులు బుల్లెట్ శ్రీను, గుంటుపల్లి శ్రీను, పెద్దినేని రాధాకృష్ణ, గంగవరపు బాలకృష్ణ, చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, కోణార్, వైరా తాలూకా యూనిట్ ప్రెసిడెంట్, సెక్రటరీ ప్రవీణ్, అనంతరాములు సభ్యులు లక్ష్మీనరసయ్య, నర్సింహారావు, శాస్త్రి, దనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి: కోట వెంకట్





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచనలు,సలహాలు అందించారు హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్.. ఈ సందర్భంగా కోట వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్తు కలిగి ఉండాలి అని,మంచి ప్రవర్తన కలిగి ఉండాలి అని,తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలి అని సూచించారు. పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదు,ఉదయాన్నే పిల్లల్ని లేపి చదివించాలి అని తెలియజేశారు. ఉపాధ్యాయులు పిల్లల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలి,విద్యార్థులకు సృజనాత్మక కలిగించే అంశాలపై దృష్టి కలిగించాలని తెలియజేశారు. అదేవిధంగా గతంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కొన్ని అసభ్యకరమైన ప్రవర్తనలు గురించి ప్రస్తుత ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట రాకేష్,కోట అశోక్, వినయ్,అభిమన్యు,ప్రేమ్ కుమార్, లక్మణ్,అరుణ్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముస్లింల మనోభావాలను దెబ్బ తీశారు...



- **యతి నర్సింగానంద్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి**
- **పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌కు వినతిపత్రం**

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసి ముస్లింల మనోభావాలను దెబ్బ తీసిన యతి నర్సింగానంద్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని " జామియత్ ఉలమా సభ్యులు కోరారు. ఖమ్మం జిల్లా జమియత్ ఉలమా ఆధ్వర్యంలో జిల్లాఅధ్యక్షుడు మౌలానా సయీద్ అహ్మద్ ఖాస్మీ , జిల్లా కాంగ్రేస్ నాయకులు అబ్దుల్ రషీద్ మరియు జిల్లా ముఖ్య ఉలమాల తో కలిసి ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. భారత దేశ లౌకిక వ్యవస్థను భిన్నత్వంలో ఏకత్వం అనే ఔనిత్యాన్ని మతసామరస్యాన్ని, శాంతి వాతావరణాన్ని భగ్నం చేస్తున్నారని విమర్శించారు. ఇస్లాం శాంతియుత మతం అని వివరిస్తూ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మతోన్మథుడు యతి నర్సింగానంద్ పై కఠినమైన సెక్షన్లు ను పెట్టి భారతీయ న్యాయ సంహిత చట్టాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు . కమీషనర్ సునీల్ దత్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. భారతదేశం కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. భారత రాజ్యాంగం యొక్క నిజమైన విశ్వాసం ప్రతి కులము మతము వారియొక్క విశ్వాసాలను భంగం కలిగించ రాదని పేర్కొన్నారు. మొహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నర్సింగానందపై చర్యలు తప్పకుండా తీసుకుంటామని చెప్పారు. జమియత్ ఉలమాలు కులమతాలకు గౌరవిస్తూ అన్ని మతాల వారికి వారి యొక్క సంప్రదాయాలకు అనుగుణంగా సూచనలు చేస్తూ అందరినీ కలుపుకొని ముందుకెళ్తున్నందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ జలాలుద్దీన్, ఖత్మే నబువ్వత్ అధ్యక్షులు మౌలానా అబ్దుల్ సత్తార్, ప్రభుత్వ ఖాజీ ముఫ్తీ ఆసిఫ్, మౌలానా హిమాయతుల్లా,మజ్లిసే ఇల్మియా నజీమ్ మౌలానా సల్మాన్, మౌలానా అబ్దుల్ ఘనీ , మౌలానా ఆరిఫ్, ముఫ్తీ అబ్దుల్ ఖలీఖ్, మౌలానా సాబీర్,ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ సల్మాన్, ముఫ్తీ రౌఫ్ , ముఫ్తీ , రిజ్వాన్ తదితర ముఖ్య ఉలమాలు పాలుగొన్నారు.



# బాధితునికి గౌసుద్దీన్ సాయం



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి :** కారేపల్లి మండల కేంద్రంలోని యాదవ బజార్ కు చెందిన రాబోత్ కుమార్ కొంతకాలంగా కిడ్నీ ,మోకాళ్ల నొప్పుల వంటి వ్యాధులతో బాధపడుతున్నాడు. అతను నిరుపేద కావడంతో, వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ బుధవారం కుమార్ ఇంటికి వెళ్లి, పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుమార్ కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ ముందుకు వచ్చి, బాధిత కుటుంబాలకు ఆపన్నహస్తం అందిస్తున్నారనీ, తన వైద్య ఖర్చులకు నగదు సాయం అందించిన గౌసుద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో... బాలిక రమేష్ ఖలీల్ ఖాన్ సద్దాం హుస్సేన్ షేక్ ఫిరోజ్ బాలిక కోటయ్య లాలయ్య సత్యం రోబో తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు (సర్వీస్ రిజిస్టర్) అందజేసిన బ్రహ్మారెడ్డి

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** పి ఆర్ టి యు మధిర మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులందరికి ఎంతో ఉపయోగకరమైన, విలువైన లను అందజేసామని, వీటితో పాటు ఎంప్లాయ్, ప్రాన్ నెంబర్,ఫిజికల్ ఫిట్నెస్ ఫారాలు అందించి వారికి అన్ని విధాలా అండగా ఉన్నామని పిఆర్టియు మధిర మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్సులు చిలుకూరి.సత్యనారాయణ రెడ్డి,పోలె.సుధాకర్ పేర్కొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మా రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ రిజల్ట్ వచ్చిన దగ్గర నుండి సెలెక్ట్ ఐన ప్రతి ఉపాధ్యాయుని కి పి ఆర్ టి యు మధిర మండలశాఖ,జిల్లా శాఖలు సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆఫీస్ రిపోర్టింగ్,కౌన్సెలింగ్ పూర్తి అయ్యేవరకు అందుబాటులో ఉండి వారు పాఠశాలల్లో జాయిన్ అయ్యే వరకు అంటిపెట్టుకుని ఉన్నామని నూతన ఉపాధ్యాయులు పిఆర్టియు సంఘం లో సభ్యత్వం తీసుకోవడం హర్షించదగిన పరిణామమని వారి చేరికతో మధిర లో సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. నూతన ఉపాధ్యాయులందరు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం లో తమ వంతు కృషి చేయాలని,వృత్తిపట్ల నిబద్ధత, అంకితభావం తో పనిచేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన బోధన చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లోరాష్ట్ర బాద్యులు  వెంకటేశ్వరరావు, మదార్ కృష్ణా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్,నాయకులు కొలగాని ప్రసాదరావు, బుసా కోటేశ్వరరావు, పురం.సంగారావుపిల్లి నరసింహారావు, శాంతబాబు, అప్పారావు, జమీర్, తెల్లమేకల శ్రీనివాసరావు, మల్లెల శ్రీనివాస్, జ్యోతి, అనసూయ, గుల్జార్ బాబురాజ, శ్యామలరావు, అజయ్





కుమార్, నాగేశ్వరరావు, లింగయ్య, రుద్రపోగు శ్రీను, మేడిశెట్టి.కృష్ణారావు, G.కేశవులు, పోతినేని.గిరిబాబు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజ్





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం రాయపట్నంకు చెందిన మార్నీడు వెంకటయ్య స్వల్ప అస్వస్థతతో ఉండటంతో వారిని పరామర్శించినారు. అనంతరం రాయపట్నంలో దూలిపాటి వీరయ్య చౌదరీ తల్లి సంవశ్చరీక కార్యక్రమం కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా మడుపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి తాత దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళు లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి,రైతు నాయకులు చావా వేణు, రాయపట్నం మాజీ సర్పంచ్ తిమోతి, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనమయ్య,పరిస శ్రీనివాసరావు, నాగబాబు తదితర బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనరు.

# గాంధీ పురం రైల్వే స్టేషన్ తరలింపు తాత్కాలికంగా వాయిదా...




**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి:** కారేపల్లి మండలం గాంధీపురం రైల్వే స్టేషన్ తరలింపు తాత్కాలికంగా వాయిదా వేస్తున్న సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి శనివారం గాంధీ పురం రైల్వే స్టేషన్ లో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ స్టేషన్ చర్లపల్లి వద్ద నూతనంగా నిర్మించిన స్టేషన్ కి తరలించడం వలన ప్రయాణికులకు సౌకర్యంగా ఉండదని నూతన రైల్వే స్టేషన్ కు ప్రయాణికులకు రహదారి లేకపోవడం చర్లపల్లి నుంచి వస్తున్న ప్రయాణికులకు స్టేషన్కు వెళ్లాలంటే ఇబ్బందులు ఉంటాయని ఇటు గాంధీనగర్ నుండి నూతన రైల్వే స్టేషన్ వరకు చెరువులో రహదారి సౌకర్యం కూడా లేదని రైల్వే అధికారులకు విన్నవించారు. దీంతో స్పందించిన రైల్వే అధికారులు రెండు సంవత్సరాలు పాటు  తాత్కాలికంగా గాంధీ పురం రైల్వే స్టేషన్ తరలింపును వాయిదా వేస్తున్నట్టు రైల్వే అధికారులు తెలిపారని సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి మీడియాతో అన్నారు. దీంతో ఆ ప్రాంత వాసులు వేముల రామ్మూర్తిని అభినందించారు.